ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం | 15 | మార్చి | 2025 | పేజీలు: 4

# కుస్తీమే సవాల్

## ప్రతి ఏటా ఆనవాయితీగా కుస్తీమే సవాల్



బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 14 మార్చ్ బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ప్రతి ఏటా ఆనవాయితీగా హెూలీ పండగ సందర్భంగా కుస్తీ పోటీలను గ్రామ పెద్దలు నాయకులు గ్రామ ప్రజలు అందరూ కలిసి నిర్వహించారు పోటీల్లో పాల్గొనేందుకు తెలంగాణలో ఆదిలాబాద్ నిజాంబాద్ నిర్మల్ జైనథ్ బేల మహారాష్ట్ర నుండి కిన్వాట్ బోదిడి నాందేడ్ మాహుర్ నుండి పోటీదారులు వచ్చారు దాదాపు నాలుగు ఐదు గంటల పాటు ఎంతో ఉత్కంఠ గా జరిగిన పోటీలు నిర్వహించడం ప్రతి ఏటా ఆనవాయితీగా వస్తున్నది వేలాదిమంది జనం ఈ పోటీలను వీక్షించేందుకు తరలివచ్చారు, చిన్నవారు చిన్నవారితో పెద్దవారు

..మిగతా 2లో

# టైగర్ జోన్‌లో వనమేధం



## అక్రమార్కులకు అడ్డా....
## సిరిచెల్మ టైగర్ జోన్....
## తరలిపోతున్న విలువైన టేకు కలప
## యదేచ్ఛగా కొనసాగుతున్న చెట్లు నరికివేత
## స్మగ్లర్ల కు పంటగా మారిన అడ వీ .....
## నెల కింద డిప్యూటీ రేంజ్ అధికారి
## నేడు బీట్ ఆఫీసర్ పై అటవీశాఖ వేటు



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 14, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలోని దట్టమై న అటవీ ప్రాంతమైన టైగర్ జో న్ అటవీ ప్రాంతం పై స్మగ్లర్లు పంజా విసురు తున్నారు. అధి కారుల నిర్లక్ష్యం, అసమర్థత వల్ల లక్షలాది రూపాయల వి లువ గల టేకు కలప అక్రమం గా తరలిపోతూనే ఉంది. స్మగ్ల ర్ల ధన దాహానికి అటవీ ప్రాం తం పూర్తిగా మైదాన ప్రాంతం గా మారిపోతుంది. టైగర్ జోన్ అటవీ ప్రాంతాన్ని రక్షించేందు కు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం కోట్లాది రూ పాయలు వెచ్చిస్తున్నాయి. ఎ న్నో కట్టుదిట్టమైన భద్రత ఏ ర్పాట్ల మధ్య ఈ అటవీ ప్రాం తాన్ని రక్షిస్తూనే ఉన్నారు. అయినప్పటికీ ఈ అటవీ ప్రాంతంలో దొంగలు పడుతూనే

..మిగతా 2లో



# మాదిగలను మోసం చేసిన నంబర్‌వన్ మోసగాడు రేవంత్ రెడ్డి

3

ఒకవైపు దేశవ్యాప్త పండగలు
మరోవైపు హక్కుల కోసం రోడ్ల మీద ఎమ్మార్పీఎస్ అర్ధ నగ్న నిరసనలు
రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో మాదిగల బతుకులు బజారున పడ్డాయి
జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ .. ఎమ్మార్పీఎస్ నేతల అర్ధ నగ్న ప్రదర్శన

## ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలల్లో నేడు

# ఆర్టిఫీషియల్ ఇంటలీజెన్స్ ప్రోగ్రామ్

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ బ్యూరో మార్చి 14, (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ జిల్లాలో నేడు శని వారం నుంచి ప్రైమరీ పాటశాలల్లో ఆర్టీఫిషీయల్ ఇంటలీ జె న్స్ కార్యక్రమాన్ని ప్రారంభిం చ నున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. జిల్లాలో ని తల మడుగు మండలం దేవాపూర్ ప్రైమరీ స్కూల్ తెలుగు, ఉర్దూ మీడియంలో,

..మిగతా 2లో



# కుస్తీమే సవాల్

**మొదటి పేజీ తరువాయి...**

పెద్దవారితో విడివిడిగా కుస్తీ పట్ల పడ్డారు తెలంగాణతో మహారాష్ట్ర, మహారాష్ట్రతో తెలంగాణ పోటీ పడుతూ విజేతలుగా బహుమతులు టెంకాయ తో మొదలుకొని చివరి దశకు 15000 నుండి 20వేల వరకు గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు, ఎలాంటి ఆవహించనియ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై అప్పారావు పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో బజార్ హత్నూర్ గ్రామ పెద్దలు నాయకులు గ్రామ ప్రజలు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు,

## ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలల్లో నేడు ఆర్టిఫీషియల్ ఇంటలీజెన్స్ ప్రోగ్రామ్

**మొదటి పేజీ తరువాయి...**

కోడద్ ప్రైమరీ స్కూల్ లో, అదిలాబాద్ అర్బ న్ తాటి గూడ ప్రైమరీ స్కూల్ లో ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలె క్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. ప్ర భుత్వ పాఠశాలల్లో ఆర్టిఫి షి యల్ ఇంటెలిజెన్స్ ద్వారా బో ధన నేటి నుండి ప్రారంభించ డం జరుగుతుందని, ఎస్ సి ఈ ఆర్ టి తెలంగాణ ఆధ్వ ర్యంలో సమగ్ర శిక్ష తెలంగాణ విద్యాశాఖ మౌళిక భాషా గణి త సామర్థ్యాల సాధన కార్యక్ర మంలో (ఎఫ్ ఎల్ ఎన్) లో కృ త్రిమమేథను ఉపయోగించి బో ధన ను మెరుగుపరచడానికి ఏఎక్స్ ఎల్, ఏక్ స్టెప్ ఫౌండేష న్ సహకారంతో పైలెట్ ప్రాజె క్టుగా జిల్లాలో 9



ప్రభుత్వ పాఠ శాలలను గుర్తించడం జరిగిం ద నీ, మొదటగా ఈనెల 15న నేడు (శనివారం)4 ప్రైమరీ పాఠశాలలో ప్రారంభించేందు కు అన్ని ఏర్పాట్లు చేయాలని గూగుల్ మీట్ ద్వారా పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఒక క్వాలిటీ కంట్రోలర్, ఒక మండల విద్యా శాఖాధికారి, ఒక పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యా యులు, ఒక ప్రాథమిక పాఠశా ల ఉపాధ్యాయుడు, జిల్లా నుం డి నలుగురికి ఇదివరకే రాష్ట్ర స్థాయిలో శిక్షణ తీసుకున్నారని తెలిపారు.విద్యార్థులు ప్రాథ మిక స్థాయిలో భాషలో అభ్యా సన సామర్థ్యాలు, అలాగే గణి తంలో చతుర్వేధ ప్రక్రియల్లో వె నకబాటు లోనే ఉంటున్నార ని, ఈ క్రమంలో కృత్రిమ మేధ సాయంతో ప్రాథమిక పాఠశాల ల్లో ప్రధానంగా 3, 4, 5 తరగ తుల విద్యార్థుల్లో మెరుగైన అ భ్యాసన సామర్థ్యాలను సాధిం చడం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఆ యా ప్రైమరీ పాఠశాలలో చ దువు లో వెనుకబడి ఉన్న వి ద్యార్థులను గుర్తించి, వారి వివ రాలను రిజిష్టర్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతీ పాఠ శాలలో 5 కంప్యూటర్లను ఏ ర్పాటు చేయాలని,విండోస్ 10 తప్పనిసరిగా ఇన్ స్టాల్ చేసు కో వాలనీ, ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని అన్నా రు. హెడ్ సెట్స్ పాఠశాలల్లో అందు బాటులో లేక పోవడం తో జిల్లా కలెక్టర్ హెడ్ సెట్స్ ను అందించారు. ఈ గూగుల్ మీట్ లో విద్యాధికారి ప్రణీత , ఎం ఈ ఓ లు మనోహర్, వెంక ట్రావ్, క్వాలిటీ కో ఆర్డినేటర్ శ్రీ కాంత్, లీడీఎం , తదితరులు ఉన్నారు.

# టైగర్ జోన్‌లో వనమేధం

**మొదటి పేజీ తరువాయి...**

ఉన్నారు. విలువైన టేకు కలపను అక్రమంగా దొంగలిం చుకుపోతూనే ఉన్నారు. ఈ టైగర్ జోన్ అటవీ ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పరి చేందుకు, ఇందులో నివసించే అటవీ జంతువులను కూడా కాపాడుకునేందుకు కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపా యలు వెచ్చిస్తూనే ఉన్నాయి. అయినప్పటికీ అధికారుల నిర్ల క్ష్యం అసమర్థత వల్ల దట్టమైన అటవీ ప్రాంతం మైదాన ప్రాం తంగా మారిపోతుంది. స్మగ్లర్లు విలువైన కలపను తరించుకు పోతూనే ఉన్నారు. అటవీ శా ఖ అధికారులు,సిబ్బంది కంచె చేను మేసే అన్న చందంగా వ్య వహరించడం వల్ల ఈ అటవీ ప్రాంతం రక్షణ ప్రశ్నార్థకంగా మారుతుంది. ఈ ప్రాంతం నుం డి ఇసుక, మట్టి,తదితర ఎటు వంటి ముడి సరుకునైన బయ టకు తరలించకుండా ప్రభు త్వం నిషేధాజ్ఞలు విధించింది. ఒక్క కర్ర కూడా ఈ అటవీ ప్రాంతం నుంచి బయటకు వెల్ల డానికి వీలు లేకుండా కట్టు ది ట్టమైన చర్యలు తీసుకుంటుం ది. ఈ అటవీ ప్రాంతానికి ప్రత్యే క శాఖను కేటాయించి, టైగర్ జోన్ గా నామకరణం చేసి ప్ర త్యేక సిబ్బందిని నియ మిం చింది. ప్రత్యేక నామకరణం తో ఈ అటవీ ప్రాంతాన్ని కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలు రక్షిస్తున్నా యి. ఈ అటవీ ప్రాంతాన్ని రక్షిం చేందుకు అడవిలో అనేక రక్ష ణ ఏర్పాట్లు సైతం చేపట్టింది. ఈ అడవిలో కోట్లాది రూపాయ ల వ్యయంతో అభివృద్ధి పను లు కూడా చేపడుతూనే ఉంది. ఈ అడవిలో తునికాకు సేకర ణను కూడా ప్రభుత్వం నిషేధిం చింది. జంతువులను వేటాడి తే కఠిన శిక్షలను అమలు చే స్తోంది. ఈ టైగర్ జోన్ అటవీ ప్రాంతంలోనికి వెళ్లడానికి పూర్తి గా నిషేధాజ్ఞలు విధించింది. ఎ లాంటి రోడ్ల నిర్మాణాలకు, ఇత ర ఏ అభివృద్ధి కార్యక లాపాల కు కూడా అనుమతులు ఇవ్వ డం లేదు. వందలాది సంవత్స రాల క్రితం నుంచి ఈ అటవీ ప్రాంతంలో నివసిస్తున్న అనేక ఆదివాసి గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు కూడా ఇప్ప టికీ కల్పించలేక పోతుంది. ఈ రోడ్ల వలన అటవీ ప్రాంతానికి ముప్పు ఉందంటూ రోడ్ల నిర్మా ణాన్ని పూర్తిగా నిషేధించింది. అంతేకాకుండా ఈ అటవీ ప్రాం తం నుండి మట్టి, ఇసుక, రా యి తీసుకువెళ్లడానికి కూడా వీలు లేకుండా చట్టాలను రూ పొందించింది. ఈ అడవిలో నివసించే జంతువుల కు ప్రత్యే క రక్షణ ఏర్పాట్లు సైతం చేస్తోం ది. జంతువులతో పాటు అడ విలోని చెట్లను కూడా రక్షించేం దుకు కట్టుదిట్టమైన చర్యలు తీ సుకుంటుంది. సిబ్బంది అడవి లో తిరుగుతూ ప్రతి చెట్టును పరిశీలిస్తూ ఉంటారు. ప్రతీ చెట్టుకు ఒక లెక్క అంటూ ఉం టుంది. ప్రతి చెట్టుకు ప్రత్యేక నంబర్లు కేటాయించింది. అయి నప్పటికీ అనేక చెట్లు నేలమట్ట మవుతూనే ఉన్నాయి. స్మగ్లర్లు అడవులను నరుకుతూనే ఉ న్నారు. ఇటీవల కాలంలో పెద్ద ఎత్తున ఈ అటవీ ప్రాంతం నుంచి కలప అక్రమంగా తరలి పోతున్నట్లు తెలుస్తోంది. గత రెండు సంవత్సరాలుగా ఈ అ డవిలో కూలీలు సేకరించే తుని కాకును కూడా ప్రభుత్వం నిషే ధించింది. తునికాకును సేకరిం చే ఒక నెల రోజుల ముందు చాక్ తరాస్ ( కొమ్మకొట్టడం) చేపట్టాల్సి ఉన్నా ఈ చాక్ తరాస్ ను కూడా ఈ మధ్య కాలంలో పూర్తిగా నిలిపివే శారు. ఏమాత్రం తనికాకు సేక రించకుండా చర్యలు తీసుకుం టుంది. ఈ ప్రాంతంలో తునికా కు కల్లాల ఏర్పాటు కు కూడా ఎలాంటి అనుమతులు ఇవ్వ డంలేదు. ఈ అటవీ ప్రాంతాని కి ప్రత్యేక సిబ్బందితో రక్షణ ఏర్పాట్లు చేస్తోంది. ఆదిలాబా ద్ జిల్లాలో జన్నారం తర్వాత ఇచ్చోడ మండలంలోని సిరి చెల్మ కేంద్రంగా ఒక రేంజిని ఏ ర్పాటు చేసింది. ఈ రేంజ్ కి ఇద్దరు డిప్యూటీ రేంజ్ అధి కారులతో పాటు ఒక రేంజ్ అధికారిని నియమించి ప్రత్యేక సెక్షన్ ఆఫీసర్లను, బీట్ ఆఫీసర్ల ను నియమించింది. ప్రతిరోజు అటవీ ప్రాంతంలో సంచరిస్తూ అడవులను చెట్లను కాపాడు తున్నారు.



అయినప్పటికీ కొం దరు సిబ్బంది కంచె చేను మేసే అన్న చందంగా వ్యవహరించ డం వల్ల విలువైన టేకు కలప స్మగ్లర్ల చెంతకు చేరుతూనే ఉం ది. స్మగ్లర్లు యదేచ్ఛగా విలువై న టేకు కలపను నరుకుతూత రలించకపోతూనే ఉన్నారు.ఈ మధ్యకాలంలో వందలాది టేకు చెట్లను నరికివేసి టేకు దుంగల ను తరలించుకుపోయారు.గత నెల రోజుల క్రితం ఈ సిరిచెల్మ రేంజ్ పరిధిలోని ఒక డిప్యూటీ రేంజ్ అధికారిని సస్పెండ్ చేసిం ది. స్మగ్లర్లకు సహకరిస్తు న్నార నే ఆరోపణలపై ఈ డిప్యూటీ రేంజ్ అధికారిని సస్పెండ్ చేశా రు. ఇటీవలే ఫకీర్పేట్ బీట్ పరి ధిలో దాదాపు 100కు పైగా టే కు చెట్లు నరికి వేతకు గురై న ట్లు వెలుగులోకి వచ్చింది. దీం తో ఆ ఫకీర్పేట్ బీట్ ఆఫీసర్ పై అటవీశాఖ వేటు వేసింది. ఫకీర్పేట్ బీట్ ఆఫీసర్ గా పని చేస్తున్న గేడెమ్ సుభాష్ ను సస్పెండ్ చేస్తూ ఉన్నతాధి కా రులు ఉత్తర్వులు జారీ చేశా రు. ఈ అడవి ప్రాంతం పై ఉన్న తాధికారుల పర్యవేక్షణ సక్ర మంగా లేకపోవడం వల్ల మళ్లీ స్మగ్లర్లు ప్రత్యేక దృష్టి ని కేంద్రీక రించి కలపను తరలించకపో తున్నట్లు తెలుస్తోంది. ఇదివర కే ఈ టైగర్ జోన్ అటవీ ప్రాం తంలో అనేక దట్టమైన అటవీ ప్రాంతాలను నరికివేసి మైదా నాలుగా మార్చి పోడు వ్యవ సాయం చేసుకుంటున్నారు. అటవి ప్రాంతంలోని అనేక గిరి జన గ్రామాలు అడవి అభివృ ద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయని భావించి ఇటీవలే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దట్టమైన టైగర్ జోన్ అటవీ ప్రాంతంలో ఉన్న గ్రామాలను మైదాన ప్రాంతాల కు తర లించే ఏర్పాట్లు చేస్తోం ది. ఇదివరకు కొన్ని గ్రామాలను కూడా మైదాన ప్రాంతాలకు తరలించారు. మరి కొన్ని గ్రామాలను తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఇంత చేస్తున్న తిరిగి ఈ టైగర్ జోన్ అటవీ ప్రాంతం నుంచి విలువై న టేకు కలపడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది.

### ఫకీరు పేట బీట్ ఆఫీసర్ సస్పెండ్

సిరిచెల్మ టైగర్ జోన్ పరిధిలోని పకీర్పేట్ బీట్ ఆఫీసర్ సస్పెండ్ చేస్తూ అటవీ శాఖ ఉన్నతాధి కారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల ఫకీర్ పేట్ బీట్ పరిధిలో దాదాపు 100 కు పైగా టేకు చెట్లు నరికి వేతకు గురయ్యాయి. దీనిపై విచారణ జరిపిన ఉన్నతాధి కారులు ఆబీట్ ఆఫీసర్ గా ప నిచేస్తున్న గేడెం సుభాష్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



# ఘనంగా హెూలీ సంబరాలు





**బజార్ హత్నూర్ మార్చి 14 (ప్రజా జ్యోతి)** బజార్ హత్నూర్ మండల వ్యాప్తంగా ప్రజలు ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ సంతోషాల నడుమ సందడి చేస్తూ సంబరాల కేలి అయిన హెూలీని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. రంగుల హెూలీ క్రమంలో పోలీస్ శాఖ వారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తుతో పెట్రోలింగ్ నిర్వహిస్తూ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా బజార్ హత్నూర్ మండలంలోని ఆయా పల్లెల్లో చిన్న పెద్ద తేడా లేకుండా కులమతాలకతీతంగా తిరొక్క రంగులను చల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ శాఖ ఆయా పల్లెల్లో పర్యవేక్షించి గ్రామంలోని యువత కు పలు సూచనలు సలహాలను ఇచ్చారు. ముఖ్యంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. అలాగే మన సంస్కృతి సాంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ పాటిస్తూ అందరూ కలిసి ఆనందాల నడుమ జరుపుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో యువత గ్రామ ప్రజలు హెూలీ పండుగను సంతోషంగా జరుపుకున్నారు

# మాదిగలను మోసం చేసిన నంబర్ వన్ మోసగాడు రేవంత్ రెడ్డి

**ఒకవైపు దేశవ్యాప్త పండగలు**
**మరోవైపు హక్కుల కోసం రోడ్ల మీద**
**ఎమ్మార్పీఎస్ అర్ధ నగ్న నిరసనలు**
**రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో మాదిగల**
**బతుకులు బజారున పడ్డాయి**
**జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ**
**ఎమ్మార్పీఎస్ నేతల అర్ధ నగ్న ప్రదర్శన**

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 14, (ప్రజా జ్యోతి)** ఎస్సీ వర్గీకరణ చేపడతామని చెప్పి మాదిగలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తీరని అ న్యాయం చేస్తున్నారని, మాది గలను మోసం చేయడంలో రే వంత్ రెడ్డి నెంబర్ వన్ గా నిలి చారని ఎమ్మార్పీఎస్ ఆదిలా బాద్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ ఆరోపించారు. శుక్రవారం అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాల యం ఎదుట 3 వ రోజు ఎమ్మా ర్పీఎస్ చేపట్టిన అర్ధనగ్న నిర సన లో ఎమ్మార్పీఎస్ జిల్లా అ ధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాది గ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ చట్టాన్ని ఆమోదించకుండా ఉన్నత ఉ ద్యోగాల ఫలితాలను వెల్లడిం చి, మాలలతో పెట్టుకుంటే తన సీఎం పదవికి ముప్పు వస్తుంద ని పిరికివాడిలా భయపడి మొ దటినుండి తనకు అన్ని విధా లుగా అండగా ఉండి రాజకీ యంగా ఎదగడానికి బిక్ష పెట్టి న మాదిగ జాతిని మోసం చేసి న మోసగాడు తెలంగాణ రా ష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విమర్శించారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఇచ్చిన ప్రతి నో టిఫికేషన్ లో వర్గీకరణ అమ లు చేసి మాదిగ జాతికి న్యా యం చేస్తానని నిండు శాసన సభలో మాట్లాడి నేడు దాన్ని విస్మరించి దగాకోర్ ముఖ్య మంత్రిగా నిలిచి మాదిగ జాతి ని విస్మరించి మాలలకు వత్తా సు పలికిన సందర్భ నేపథ్యం లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకు లు మందకృష్ణ మాదిగ నేతృ త్వంలో నిన్ను రాజకీయంగా భూస్థాపితం చేయడమే లక్ష్యం గా ముందుకెళ్తామని ఈ సంద ర్భంగా హెచ్చరించారు. ఇకనై నా సోయి తెచ్చుకొని ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ కు చట్టబద్ధత కల్పిం చి ప్రతి ఉద్యోగంలో మాదిగల కు రిజర్వేషన్ ల వాటా కల్పిం చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మాదిగల ఆగ్రాహానికి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పద ని అన్నారు. ఈ అర్ధనగ్న నిరస న ప్రదర్శనలో




ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, టౌన్ ఇన్చార్జి మడిప ల్లి మనోజ్ మాదిగ, రూరల్ మండలం ఇన్చార్జి తరుడి శంక ర్ మాదిగ, కడదారపు స్వామి, కొమ్ము కిరణ్ , కొమ్ము అశోక్, చిట్టి రేంజర్ల రాజు, పోతరాజు శ్రీకాంత్, సాకి పల్లి దే వన్న, హ నుమాండ్లు తదితరులు పా ల్గొన్నారు.

## ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్‌పై
# బిఆర్ఎస్ పార్టీ ఆందోళన





### కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం
### ఉద్దేశ పూర్వక సస్పెండ్ చేశార ని ఆరోపణ

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 14, (ప్రజా జ్యోతి)** నిన్న జరిగిన అసెంబ్లీ బడ్జెట్ స మావేశాల్లో అసెంబ్లీ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ స్పీకర్ ఎమ్మెల్యే జగ దీశ్వర్ రెడ్డి ని సస్పెండ్ చేశారు. జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ ను ని రసిస్తూ బిఆర్ఎస్ శ్రేణులు ఆ దిలాబాద్ జిల్లాలో ఆందోళన కు దిగారు. బూత్ అదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల కేం ద్రాలలో కాంగ్రెస్ పార్టీ తెలంగా ణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి దిష్టి బొమ్మలను తగల బెట్టి నిరసన తెలిపారు. కాంగ్రె స్ పార్టీ కి వ్యతిరేకంగా పెద్ద ఎ త్తున నినాదాలు చేస్తూ నిరస న వ్యక్తం చేశారు. రైతుల పక్షా న, మహిళల పక్షాన ప్రభుత్వా న్ని ప్రశ్నిస్తూ సభలో అందరికీ సమాన హక్కులు ఉంటాయని గట్టిగా సమాధానం ఇచ్చిన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని ఎండగడితే ఉద్దేశ పూ ర్వకంగా స్పీకర్ ఏకపక్షంగా వ్య వహరించి జగదీష్ రెడ్డి ని బడ్జె ట్ సెషన్ నుంచి సస్పెండ్ చేసి నందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మే రకు జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ల ఆదేశానుసారం శుక్రవారం బోథ్, ఆదిలాబాద్ నియోజక వర్గ కేంద్రాలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మా ట్లాడుతూ అధికారం ఎవరికి శాశ్వతం కాదని, స్పీకర్ అంద రూ సభ్యులకు సమాన అవకా శాలు ఇవ్వాలని, ఏకపక్షంగా వ్యవహరించొద్దని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను ఎం డగడితే సస్పెండ్ చేయడం, ప్ర శ్నిస్తే అరెస్టు లు చేయడం సరి కాదని అన్నారు. గురువారం హైదరాబాద్ లోని 125 ఫీట్ ల అంబెడ్కర్ విగ్రహం వద్ద శాంతి యుతంగా నిరసన తెలుపు తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సైతం అరెస్టు చేయడం సిగ్గు చే టన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన, సస్పెండ్ చేసినా ప్రశ్నిం చడం ఆపలేమని, ప్రజల కో సం పోరాటం చేస్తామని అన్నా రు.

#### మాజీ మంత్రి జోగు రామన్న నాయకత్వంలో ......

బిఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మా జీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ని అ కారణంగా అసెంబ్లీ నుండి స స్పెండ్ చేసినందుకు నిరసనగా శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయం ముందర సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ ఎస్ పా ర్టీ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్ మాట్లాడుతూ కాంగ్రె స్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ, తడి ఆరి పోయి మడి ఎండు తున్న పం ట పొలాల రైతులను ఆదుకో వాలి అని అడిగిన పాపానికి ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ని ఉ దేశ్యపూర్వకం అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాస్వామిక విలువలకి తిలో దాకలిచ్చి అప్రజాస్వామిక పా లన కొనసాగిస్తూ ఒక నియంత లా వ్యవహారిస్తున్నారని విమ ర్శించారు. ఎన్నికల సందర్బం గా ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడ సంపూర్ణంగా అమలు చేయకుండా ఇచ్చిన హామీలు అన్ని కూడ అమలు చేశామని, అసెంబ్లీ సాక్షిగా అ బద్దాలు మాట్లాడటం హాస్యా స్పదం అని అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన నియంత విధానాలు మానుకొని జగదీ శ్వర్ రెడ్డి సస్పెన్షన్ వెంటనే ఎ త్తివేయాలని, లేదంటే ప్రజా క్షే త్రంలో మీకు ప్రజలే తగిన బు ద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ ఎస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు విజ్జ గిరి నారాయణ, మాజీ కౌన్సిల ర్లు కొండ గణేష్, దమ్మాపాల్, అశోక్ స్వామి, ఏఎంసీ మాజీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, మాజీ ఎం పి పి మార్శెట్టి గోవర్ధన్, ఆ డప తిరుపతి, మహేష్, దేవి దాస్, వినోద్, సంతోష్, జాన్స న్ తదితరులు పాల్గొన్నారు.



### కన్నెపల్లి మండల కేంద్రంలో
## వాల్మీకి విగ్రహ ఆవిష్కరణ

**బెల్లంపల్లి, మార్చి 14(ప్రజాజ్యోతి)** కన్నెపల్లి మండల కేంద్రంలో వాల్మీకి మహర్షి విగ్రహాన్ని శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. పాలతో అభిషేకం నిర్వహించి పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా భోజనాలు ఏర్పాటు చేసి ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోయ వాల్మీకి అధ్యక్షులు పల్ల వెంకటి, ఉపాధ్యక్షులు నారాయణ, కోశాధికారి పోచయ్య, వాల్మీకి వన సంరక్షణ అధ్యక్షులు పున్నా, వాల్మీకి బోయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**బెల్లంపల్లి, మార్చి 14(ప్రజాజ్యోతి)** మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పై బడ్జెట్ సమావేశాల సెషన్ నుంచి సస్పెండ్ చేయడం పట్ల బెల్లంపల్లిలో బీఆర్ఎస్ నాయకులు శు క్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు పట్టణంలోని కాంట్రా చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సబ్బని అరుణ్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

## విజయవంతంగా కొనసాగుతున్న గిరిజన క్యాంటీన్

### నేటితో సంవత్సరం పూర్తి

### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి ఖుష్బూ గుప్తా



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 14, (ప్రజా జ్యోతి)** గిరిజనాభివృద్ధి సంస్థ ఉట్నూర్ ఆధ్వర్యంలో గిరిజన భవన్ లో ఏర్పాటు చేసిన గిరిజన క్యాం టీన్ నిర్విరామంగా,విజయ వంతం గా కొన సాగుతుంది. ఈ క్యాంటీన్ ను గత ఏడాది మార్చి 15, 2024 న రాష్ట్ర పం చాయితీ రాజ్, మహిళా భివృ ద్ధి , శిశు సంక్షేమ శాఖ , ఉమ్మ డి అదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటిడిఏ ప్రాజెక్టు అ ధికారిణి ఖుష్బూ గుప్తా, శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఐటిడిఎ పిఓ కు ష్బూ గుప్తా మాట్లాడుతూ ఈ క్యాంటీన్ ఏర్పాటు చేసినేటి తో ఏడాది పూర్తయిందని అన్నా రు. స్థానిక గిరిజన భవన్ లో గి రిజన క్యాంటీన్ లో ప్లేట్ మీల్స్ కేవలం రూ. 5 లకే మధ్యా హ్నం 12.00 గంటల నుండి 2.00 గంటల వరకు నిర్వహిం చడం జరుగుతుందనీ, ఈ క్యాంటీన్ ఏర్పాటు చేయడం వలన కొలాం గిరిజనులకు ఉ పాధి లభించిందన్నారు.అలాగే చుట్టు ప్రక్కల గల గ్రామాల నుండి వివిధ రకాల పనుల కో సం వచ్చే ప్రజలను దృష్టిలో ఉంచుకొని వారి సౌకర్యార్థం 5/- రూపాయలకే భోజనం అం దించాలనే ఉద్దేశ్యంతో ఏర్పా టు చేసిన గిరిజన క్యాంటీన్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ గిరిజన క్యాంటీన్ ఏర్పడి న ప్పటి నుండి ఇప్పటి వరకు 77,690 మంది భోజనం చే యడం జరిగిందని, 5 మంది స భ్యులతో జెఎల్ జి ఏర్పడింద న్నారు. ఇప్పటి వరకు విని యోగించిన సరుకుల వివరా లు ఇలా ఉన్నాయి. 160 క్విం టాళ్ల 16 టన్నుల బియ్యాన్ని వినియోగించడం జరిగిందని, వెజిటబుల్స్ 80 క్వింటాళ్లు, పప్పులు - 60 క్వింటాళ్లు, సు గంధ ద్రవ్యాలు దాదాపు 4 లక్షలు వరకు విని యోగిం చడం జరిగిందని అన్నారు.

## గ్రూప్ 3లో 74వ ర్యాంక్ పొందిన బజార్ హత్నూర్ వాసి

### ర్యాంక్ సాధించిన ఉదయ్ కుమార్



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి మార్చ్ 14** బజార్ హత్నూర్, గ్రామానికి చెందిన, బిట్లింగ్ ఉదయ్ కుమార్, టీజీపబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్ 3 జనరల్ సెలక్షన్ ఫలితాలు శుక్రవారం రోజు విడుదల అయ్యాయి. ఇందులో బజార్ హత్నూర్ గ్రామానికి చెందిన బిట్లుంగు ఉదయ్ కుమార్ ఈ గ్రూప్ సెలక్షన్ లో 304.144 మార్కులు పొంది 74 వ ర్యాంక్ సాధించారు. గ్రూప్ 2 లో 54 వ ర్యాంక్ సాధించగా ఇందులో అదే వ్యక్తి మళ్ళీ ర్యాంక్ సాధించి ఉద్యోగంకు అర్హతలు సాదించారు.ఉద్యోగాలకోసం కృషి చేసిన కొందరికి దొరకడం లేదు. ఏ ఉద్యోగం కోసం పరీక్షలు రాసిన అవలీలగా ర్యాంక్ కొట్టడం బుట్లింగు ఉదయ్ కుమార్ ప్రత్యేకత.



## జర్నలిస్ట్ కాలనీలో హెూలీ సంబరాలు

**నిర్మల్ టౌన్ మార్చి,14(ప్రజాజ్యోతి)** నిర్మల్ జిల్లాలో శుక్రవారం హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.పట్టణంలోని శాస్త్రినగర్,శ్రీనగర్ కాలనీ,శాంతినగర్,జర్నలిస్ట్ కాలనీతో పాటు పలు కాలనీలో ఘనంగా హెూలీ సంబారాలు జరుపుకున్నారు. చిన్నారులు పెద్దలు పాల్గొని ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు

# రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం

### ఉద్దేశ పూర్వక సస్పెండ్‌కు బారాస నిరసన

**బోథ్, మార్చి 14 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన బి ఆర్ ఎస్ నాయకులు. ఈ సందర్భంగా బారాస నాయకులు మాట్లాడుతూ గురువారం జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రైతుల పక్షాన, మహిళల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ సభలో అందరికీ సమాన హక్కులు ఉంటాయని గెట్టిగా సమాధానం ఇచ్చిన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని ఎండగడితే ఉద్దేశ పూర్వకంగా స్పీకర్ ఏకపక్షంగా వ్యవహరించి బడ్జెట్ సెషన్ నుంచి సస్పెండ్ చేసినందుకు బీఆర్ఎస్ వర్కింగ్



ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఆదేశానుసారం నిరసన తెలిపినట్లు పేర్కొన్నారు.అలాగే అధికారం ఎవరికి శాశ్వతం కాదని స్పీకర్ అందరూ సభ్యులకు సమాన అవకాశాలు ఇవ్వాలని ఏకపక్షంగా వ్యవహరించొద్దని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను ఎండగడితే సస్పెండ్లు చేయడం, ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం



సరికాదని అన్నారు. సాక్షాత్తు అంబెద్కర్ విగ్రహం వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సైతం అరెస్టు చేయడం సిగ్గు చేటన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన, సస్పెండ్లు చేసిన ప్రశ్నించడం ఆపమని, ప్రజల కోసం పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# పందిరి లోద్దిలో ఘనంగా ఆదివాసి గిరిజనుల హెూలీ



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 14, (ప్రజా జ్యోతి)** అదిలాబాదు రూరల్ మండలంలోని పందిరిలోద్ది గ్రామంలో ఆదివాసి గిరిజనులు ఘనంగా హెూలీ సంబరాలు జరుపు కు న్నారు.ముందుగా ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాల ప్రకా రం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎర్మ శెటకు పటెటల్ మాట్లాడుతూ మనసులోని చెడును కాల్చివేద్దాం,మంచి ఆలోచన లు నింపుదాం,ఒకరి కొకరు ప్రేమను పంచుకొని,రంగులు చల్లుతూ ఆనందంగా జీవిద్దాం. మీకు మీ కుటుంబ సభ్యులకు హెూలీ పండగ దేశమంతా పం డుగే అంటూ ఆనందోత్సాహా లు పంచుకున్నారు. దీపావళి తర్వాత దేశంలో అత్యంత వే డుకగా జరుపుకునే పండుగల్లో ఇదీ ఒకటి. ఈ పండుగ సత్య యుగం నుంచి జరుపుకుంటు న్నట్లు హిందూ పురాణాలు తె లుపుతున్నాయి అన్నారు. హెూలీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీత మైనది అని అర్థం అన్నారు. హెూలీని 'హెూళికా పు ర్ణిమ'గా కూడ వ్యవహరి స్తారు అని పేర్కొన్నారు. ఏటా ఫాల్గు ణ మాసంలో పౌర్ణమి రోజున వచ్చే ఈ పండుగను హెూలీ, కా ముని పున్నమి, డోలికోత్సవం అని కూడా అంటారు అని అ న్నారు. ఈ సందర్భంగా పుట్టు పుర్వోత్తరాల గురించి పురా ణాల్లో ఎలాంటి భిన్నమైన కథ లు, ప్రచారంలో ఈ పండు గ లో దేవేరి సిడాం కృష్ణ , మ హ జన్ రావు, పటేల్ కుమ్రరాజు, సాయికుమార్ తదితరులు పా ల్గొన్నారు.

# హెూలీ పండుగ విశిష్టత

**మామడ మార్చ్ 14 (ప్రజా జ్యోతి)** హెూలీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంది. ఇది కేవలం రంగుల పండుగ మాత్రమే కాకుండా, అనేక పురాణ గాథలతో ముడిపడి ఉంది. హెూలీ పండుగ శివుడి కామదహనం, హెూళికా దహనం, రాధా-కృష్ణుల రంగుల ఆటలు వంటి విశేషాలతో ప్రసిద్ధి చెందింది. ఇది సామాజిక ఐక్యత, ఆనందం, సంప్రదాయాలను వ్యక్తపరిచే పండుగగా నిలుస్తుంది.



### హెూలీ ప్రత్యేకతలు

ప్రతి పండుగకు ఓ ప్రత్యేకత ఉంటుంది. కొన్ని వ్యవసాయ పనులకు సంబంధిస్తే, మరికొన్ని ఋతువుల మార్పును సూచిస్తాయి. కొన్ని ప్రకృతిని కొలిచే పండుగలైతే, మరికొన్ని కుటుంబ బంధాలను మెరుగుపరిచే పండుగలు. అయితే, హెూలీ మాత్రం పూర్తిగా సామాజికమైన పండుగ. ఇందులో ప్రత్యేకమైన పూజల కంటే, రంగులు చల్లుకుంటూ ఆనందాన్ని పంచుకోవడం ముఖ్యంగా భావిస్తారు.

### హెూలీకి సంబంధించిన పురాణ గాథలు

హెూలీ గురించి అనేక పురాణ గాథలు ప్రచారంలో ఉన్నాయి.

### కామదహనం కథ

తెలుగునాట హెూలీ పండుగను "కామదహనం" లేదా "కాముడి పౌర్ణమి" అని కూడా పిలుస్తారు. పురాణాల ప్రకారం, తారకాసురుడు అనే రాక్షసుడు తన అమితబలంతో రుషులు, ప్రజలను బాధించసాగాడు. అతనికి శివుని సంతానం చేత మాత్రమే మరణం జరుగుతుందనే వరం ఉండటంతో, అతన్ని అడ్డుకోవడం కష్టమయ్యింది.శివుడు దీర్ఘకాలం తపస్సులో ఉండటంతో, పార్వతిని ఆశీర్వదించేందుకు కాముడు తన ప్రేమ బాణాన్ని ప్రయోగించాడు. తపస్సుకు భంగం కలిగిన శివుడు తన మూడో కన్నును తెరిచి కాముడిని భస్మం చేశాడు.ఈ సంఘటనను గుర్తుగా హెూలీ పండుగ నాడు కామదహనం నిర్వహిస్తారు. ఇది కోరికలను నియంత్రించాలనే సందేశాన్ని అందిస్తుంది.

### హెూళికా దహనం కథ

ఈ కథ హిరణ్యకశిపుడు, ప్రహ్లాదుడు, హెూళికా చుట్టూ తిరుగుతుంది. హిరణ్యకశిపుడు విష్ణుద్వేషిగా ఉండగా, అతని కుమారుడు ప్రహ్లాదుడు పరమవిష్ణుభక్తుడు.హిరణ్యకశిపుడు ప్రహ్లాదుడిని మార్చాలని అనేక ప్రయత్నాలు చేసినా, అతని భక్తి కొంచెం కూడా తగ్గలేదు. చివరికి హిరణ్యకశిపుడు ప్రహ్లాదుడిని హతమార్చాలని నిర్ణయించుకున్నాడు.హిరణ్యకశిపుని చెల్లెలు హెూళికకు "అగ్ని దహింపజాలదు" అనే వరం ఉండేది. ఆమె ప్రహ్లాదుని ఒడిలో కూర్చొని అగ్నిలో కాల్చాలని ప్రయత్నించింది. కానీ, ప్రహ్లాదుడిని విష్ణుమూర్తి రక్షించగా, హెూళిక అగ్నిలో భస్మమయ్యింది.ఈ సంఘటనను గుర్తుగా హెూలీకి ముందురోజు హెూళికా దహనం నిర్వహిస్తారు.

### రాధా-కృష్ణుల రంగుల ఆట కథ

శ్రీకృష్ణుడు చిన్నప్పుడు నల్లగా ఉండేవాడు. కానీ రాధాదేవి తెల్లని చాయతో ఉండేది. కృష్ణుడు తన తల్లి యశోదను దీనిపై ప్రశ్నించగా,దీనికి యశోదమ్మ ఏ రంగులోకైనా నువ్వు నీ స్నేహితులతో కలిసి రంగులు చల్లుకోవచ్చు అని చెప్పింది.దీంతో కృష్ణుడు గోపికలపై రంగులు చల్లడం ప్రారంభించాడు. అప్పటి నుంచి హెూలీ పండుగను రంగుల ఆటగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది.ఉత్తర భారతదేశంలోని మధుర, బృందావన్, వారణాసి, ప్రయాగరాజ్ ప్రాంతాల్లో హెూలీ పండుగను అత్యంత ఘనంగా నిర్వహిస్తారు.

### ఆనందం, ఐక్యతకు ప్రతీక

హెూలీ కేవలం రంగుల పండుగ మాత్రమే కాదు ఇది భారతీయ సంస్కృతిలో ఐక్యత, ఆనందాన్ని పెంచే పండుగ. భారతదేశంలో భోగి, సంక్రాంతి, హెూలీ లాంటి పండుగలు ప్రకృతికి, మానవ సంబంధాలకు ప్రాముఖ్యతను ఇచ్చేలా రూపొందాయి.ఈ పండుగ సందర్భంగా రంగులు చల్లుకోవడం, పాటలు పాడడం, డ్యాన్స్ చేయడం, బంధువులతో కలసి ఆనందంగా గడపడం ఆనవాయితీగా మారింది. హెూలీ రోజు పాత విభేదాలను మరిచి కొత్తగా స్నేహాన్ని ప్రారంభించడానికి మంచి అవకాశం.